# *Bhimalapuram.co.in*

# ఆకస్మిక లైనక్స్ –లైవ్ సీడి

## Contents


1 ఆకస్మిక లైనక్స్ 1

2 కొన్ని*livecd* లు– పట్టిక 2

3 వెనక్కి 2


## 1 ఆకస్మిక లైనక్స్

ఆంగ్లము తెలుగు లిపి లేదు

ఏ కారణముచేతనైన *linux* సాస్వతముగ వ్యవస్త [*operating system*]లో అమర్చుకొన లేనప్పుడు– లేక అత్యవసరముగ కార్యక్రమములకు అవసరమైనప్పుడు – తాత్కాలిక రూపమున *linux* ను ఉపయోగించుకొన వచ్చును. కార్యలయములోని అన్ని పనులకు[*all office work*], చిత్ర –చలనచిత్ర [*graphics videos*],సంగీతము[*audio files*], అంతర్జాలము[*internet*]వంటి అన్ని పనులను –ఈ తాత్కాలిక రూపముననుండు *linux* – *FreeBSD*లో చేసుకొన వచ్చును.

ఈ తాత్కాలిక వ్యవస్థ*CD, USB Drive, Pen drive, external harddis*న యుండి – సాస్వత వ్యవస్థ[*operating system, hard disk*]లకు సంబంధము లేకుండ *RAM* లో వ్యవహారించును. ఉన్న *Operating system, hard Disk* లకు అతీతముక వుండుట వలన – ప్రస్తుతము వున్న విసిష్ట మైన విషయములు[*criticaldata*],కార్యాలయ సంబంధిత విషయములు[*official information*] లకు ఎటువంటి హాని లేక ప్రభావము కలుకదు. ప్రత్యేకముగ అంతర్జాల సంబందిత పనులకు ఈ మాయావి వంటి పద్ధతి చాల తగినది. ఇతరుల ఆక్రమణ [*attack from virus, malware*]నుండి సురక్షితమైనది.

ఇంటికి వచ్చిన అతిథి వలె సంచరించి , కార్యక్రమములు ముగిసిన తరువాత వ్యవస్తను నిలిపగానె అదృశ్యమై తాత్కాలిక ముగ జీవించు ఆకస్మిక పరికరమే *livecd.*చేసిన కార్య క్రమములను కావలసిన విదముగ [*CD, DVD, USB – Pendrive, external hard drive*]ల లో బదిల పరచుకొన గలము. ప్రత్యేక పనులకు తగిన వివిధ *ivecd*లు అందు బాట్లో యున్నవి.

వీటి పరిమాణము [size] చిన్నగ వుండుట వలన చాల వేగముగ కార్యక్రమములు జరుగును. ఇవి 100*MB* నుండి కొన్ని*GB* ల వరకు యున్నవి. వున్న పనికి తగిన *livecd* ఎన్నుకొన గలము.

*Damn Small Linux, Puppy linux, Slax*వంటి చిన్న*livecd*లు ప్రసిద్దమైనవి. మన ఇష్టానుసారము ఎన్నిక చేసికొన గలము. వీటిలో*puppy linux* చాల విశిష్టత గలిగినది. అవసమైన అన్ని రకముల పనిముట్లు గలది. అవసరమైనచో తెలుగు [లేక ఇతరభాషల] లిపి ఖతులు*fonts*] అమర్చుకొని,

ఆ యా భాషలలో పనులు చేసికొన వచ్చును. *Slax*లోని మరొక విశిష్టత – కావలసిన పనిముట్లు [*extra packages*]అతి సులువుక చేర్చుకొన గలరు. *LiMP*సంగీతసునకు చలన చిత్రములకు తగినది..

ఈ livecdలను [తాత్కాలికముగ] ప్రారంభించిన తరువాత*cd* – *dvd*–లను తీసి వేసి – కావలసిన ఇతర*cd*, *dvd* లతో పని కొన సాగింప వచ్చును.

## 2 కొన్ని*livecd* లు– పట్టిక

* *PuppyLinux – OlderVersion4.1retro – series*
* *PuppyLinux – NewVersion5.2series*
* *DamnSmallLinux*
* *LiMP*
* *Slax*

## 3 వెనక్కి

వెనక్కి ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు